# తిరుపతి ప్రయాణం

—యస్. వెంకట్రావు (5)

అవి నా పబ్లిక్ పరీక్షల తాలూకు కలవరరోజులు. ఇంకా పది, పదిహేను రోజు లాగితే రిజల్ట్సు తెలుస్తాయి. రోజులు దగ్గరపడుతున్న కొద్దీ నా గుండె కొట్టుకొనే స్పీడు కూడా పెరుగుతున్నది. ఐనా జరిగేదేదో జరుగకమానదు కదా! తప్పితేమాత్రం నాలుగు రోజులు భోజనం సరిగా చెయ్యం అని నిర్ణయం చేసికొని, ఆ ఉపవాసాల తాలూకు వదలివేయవలసిన భోజనాన్ని కూడా లెక్కకట్టుకొని, ఆ రోజునుంచే కాస్త ఎక్కువగా స్టాకు చెయ్యడానికి నిర్ణయించుకున్నా.

ఆరోజు మధ్యాహ్నం భోజనం చేసి ఇంటిల్లిపాదీ మధ్యగదిలో తలోమూల జేరబడిపోయాం. బోసుగాడు గిలక్కాయతో ఆడుకుంటున్నాడు. బుజ్జిగాడు చాపమీదకు వంగి లెక్కలు చేసుకుంటున్నాడు. మధ్యమధ్య వాడు కళ్ళమీదకు వచ్చి పడుతున్న జుట్టు చేస్తున్న పనికి అంతరాయం కల్గిస్తున్నందువల్ల ఎడమ చేత్తో పైకితోస్తున్నాడు. నాన్నగారు పడకకుర్చీలో కూర్చుని పత్రిక చదువుకుంటున్నారు. అమ్మమ్మ గడపదగ్గర కూర్చుంది. తాతయ్య మాత్రం ఐదు సంవత్సరాల క్రిందట కొన్న పచ్చ పేము కుర్చీలో జేరబడి, ఆరంగుళాల చుట్టతో రైలుబండి పొగతో సాటిగల పొగను తయారుచేస్తున్నాడు. గాలిలో సుళ్ళుతిరుగుతూ నెమ్మదిగా ప్రక్కనున్న కిటికీలోంచి జారుకుంటున్న పొగను మా చిన్న చెల్లెలు స్వర్ణ విచిత్రంగా చూస్తోంది. మధ్యమధ్య ఇంత పెద్ద పొగకు అధినాయకుడైన తాతయ్యవంక ఆశ్చర్యంతో చూస్తోంది.


నేను మాత్రం పట్టె మంచం మీద పడుకుని అప్పుడే వచ్చిన వారపత్రిక కుతూహలంతో చూస్తున్నాను.

తాతయ్య పక్కనున్న కిటికీలోంచి తుపుక్కున ఉమ్మేసి, ఒక్కసారి తన దూరదృష్టి తాలూకు కళ్ళజోళ్ళ సర్దుకొని, నాన్నతో అన్నాడు. "ఏమయ్యా ఈ ఏడాదికేనా మన బుజ్జిగాడి మొక్కు తీర్చేట్టుందా" అని.

బుజ్జిగాడు మాత్రం ఈ మాట విన్నట్టు లేదు. వెంటనే అమ్మమ్మ అందుకుని "వాడు జుట్టుపడి రెండేళ్ళు కావస్తోంది. అతల పెరిగిపోతోంటే వాడు చిరాకుపడుతున్నాడు. ఈ ఏడాదే [illegible] మన


# రావల్‌గాన్





గ్లూకోజు, మంచిపాలు, చక్కెర వీటితో తయారై, చేతితో తాకబడక, యంత్రంతో ప్యాకింగ్ కాబడినవి. "రావల్‌గాన్" మిఠాయిలు, టాఫీలు గత పది సంవత్సరములుగా ప్రసిద్ధి చెందినవి.

ఉచిత వివరములకు కేటలాగ్ కొరకు వ్రాయండి.

నెమిచంద్ పారసమల్ & కో.,

128-బి, ప్రైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3.

భారం వదిలిపోతుంది. ఇక ఇంతట్లో ఖర్చులు ఇంకేమున్నాయి" అంది.


అంతటితో నాన్నగారు వార్తా ప్రపంచాన్ని వదిలిపెట్టి పత్రికలో దాచుకున్న తలను బయటపెట్టి, "పెద్దతిరుపతికి వెళ్ళాలంటేమాటలా? రెండు వచ్చనోట్లుంటే గాని వెళ్లి రావడం పడదు. ఆ వెంకట్రామయ్య ఇవ్వవలసింది యిస్తే పంపిద్దామనే అనుకుంటున్నా!" అన్నారు.

"అదేమిటి నాన్నా ఇంకా వాయిదా వేస్తున్నారు" అన్నాడు బుజ్జిగాడు.

నాన్నగారు ఉలిక్కిపడి నావంక చూశారు, ఆ మాట్లాడింది నేనేనేమోననుకుంటూ. కాని నా ముఖంలో ఆ లక్షణాలేవీ వ్యక్తం కాకపోవడంవల్ల మా బుజ్జివంకకు తిరిగి చూశారు. వాడు నాన్నగారి చూపులో చూపు కలిపి అన్నాడు. "అవును నాన్నా! నాకష్టం మీరేం పట్టించుకోరు. సెక్షనులో పిల్లలందరూ ఒరేయ్ జడలబట్టీ అని పిలుస్తున్నారు. ఇద్దరు ముగ్గుర్నైతే చితకతన్నేవాణ్ణే. కానీ నలభైమందైపోయారు" ఉక్రోషంతో కూడిన ఏడుపును దిగమింగుకున్నాడు వాడు. అది విని నాన్నగారికి నిజంగా నవ్వు వచ్చింది. కాని వాడు చూస్తే ఏడుస్తాడని పత్రిక చాటుకు తల తిప్పుకున్నారు.

"అవును బాబూ! వాడు లెక్కలు చేస్తుంటే చూడు జుట్టు ఎలా ముందుకు కళ్ల మీద పడిపోతోందో" అని అమ్మమ్మ ఆవిషయాన్ని తిరిగి ప్రతిపాదించింది.

నాన్నగారు మరొక్కసారి బుజ్జిగాడివంక చూశారు. వాడు కళ్ల మీదపడిన జులపాల్ని ఎడమచేత్తో



దొంగపిల్లి —కలబరిగి రామారావు (6), విజయనగరం

సైగల్‌లాగా పైకితోస్తూ అన్నాడు "నన్ను మర్యాదగా తిరపతిపంపిస్తే సరేసరి. లేకపోతే మూడుకాళ్లిచ్చి మంగలి రాఘవులుచేత తల గొరిగించుకోవడం ఖాయం."

"ఛా! వెధవ సన్యాసీ. నోరూ వాయా లేకుండా కూయడమేనట్రా? అలా అనొచ్చా? స్వామివారికి ఆగ్రహం వస్తే మనం బ్రతకగలమా? పంపించకుండా ఏం చేస్తాడో చూస్తాగా మీ నాన్న!" అంది అమ్మమ్మ ధీమాగా. ఈ మాట మా నాన్న చెవులబడక ముందే అమ్మమ్మ రెండుసార్లు దవడ వాచిపోయేట్టు చెంపలు వేసుకుందని మీకు వేరే చెప్పనక్కరలేదనుకుంటా. ఇందాకటినుండీ మా అమ్మమ్మ చేస్తున్న యాక్షను మా నాన్నగారిమీద బాగా పనిచేసింది.

ఇంతలో తాతగారు కాలిపోయిన చుట్టముక్కను కిటికీగుండా విసిరేస్తూ "మనం స్వామివారికి అర్పణ నిమిత్తం మా మూళ్లి దండాలి. అవో వంద రూపాయలైనా, మరో వంద రూపాయలతో కులాసాగా వెళ్లిరావచ్చు" అని తేల్చేశాడు.

"ఈ పదో తారీఖు దాటితే మూఢమి వస్తుంది. కనుక పనిఅంతా పది రోజుల్లో అవజేయాలి సుమా" అంటూ ప్రవేశించాడు, ఎక్కడో చేవర్నగా ఒక చిటికెడు పొడుం చేతబట్టుకున్న పంతులుగారు. తాత కుర్చీ ఖాళీచేసి శాస్త్రిగారిని ఆహ్వానించాడు, తనకు అనుకూలంగా మాట్లాడినందుకు. ప్రోగ్రాం నిర్ణయించబడింది. ఇంతసేపట్నుంచీ ఏక్లీ పతనానికి డిష్టర్బెన్సు వచ్చి

# ★ తిరుపతి ప్రయాణం ★

బాధపడుతుంటే నేను 'హమ్మయ్య!' అనుకున్నాను.

ప్రోగ్రాం ప్రకారం మూడో తారీఖున తెల్లవారుజామున లేచి తాతయ్యా, నేనూ తగు ఏర్పాట్లు చేయుటకు సంసిద్ధులయ్యాము. ఇక మా వాడికి తెల్లని పంచె కట్టి, మీద ఎఱ్ఱటి చీరముక్క ఒకటి కప్పాము. ఆ తరువాత నూట పదకొండ్లు పెట్టి, పావుకోళ్లు తొడిగి చేతిలో ఒక పళ్ళెం పెట్టాము. ఒక మరచెంబు మూతికి పసుపుగుడ్డ చుట్టి దానిని ఆ పళ్ళెములో ఉంచి భజంత్రీల వాళ్ళు ముందర, తరువాత తాతయ్య, మావాడూ, ఆ తరువాత నేను బయల్దేరాం. నేను ఫలహారం పళ్లెం టోకన్ చేశాను. ఎందుకంటే ఆ రోజున ఉపవాసమవటంవల్ల వీలు చూచి నాలుగు ముక్కలు కడుపులో వేసి ఆత్మారాముణ్ణి ఊరడించవచ్చు. మేము బయల్దేరే టప్పుడు మా యింటిప్రక్కనున్న ముసలమ్మ మా వాణ్ణి చూచి గర్వంగా నవ్వింది. ఎందుకంటే మా వాడు ఆమెను రోజూ "సిటీ పోలీస్". అని వెక్కిరిస్తుంటాడు. మా వాడూ గుండుతో కనబడితే సంతోషించేందుకు తిరపతి త్వరగా పంపించమని ఆమె అమ్మవార్ని ఒత్తిడిచేసేది కూడా.

మధ్యాహ్నానికల్లా మా వాడు చిల్లరతో నిండిన పళ్ళెం మోయ లేకపోయాడు. మధ్యాహ్నం కలెక్షను లెక్కపెడితే ముప్ఫయి రూపాయల చిల్లర తేలింది. ఇంత కలక్షను వస్తుందని మా తాతయ్యగాని నేనుగానీ అనుకోలేదు. అన్నిటి కంటె ఆశ్చర్యం ఏమిటంటే, మా వీధిలోవారు మొగమాటంవల్ల రూపాయలుకూడా పడవేశారు. మా వీధిలో ప్రతిరోజూ ఎవళ్లో ఒకళ్లు మా వాడిమీద ఏదో ఒక కేసు తెచ్చేవారు. మా బల్బులు తీసేశాడని ఒకళ్లు వస్తే, మా సొరపిందె మచ్చుకైనా లేదని మరొకరు. రోజూ ఇదే వరస. అందుచేత వారు దేవుడి భక్తిమీద డబ్బులు వేశారో లేక మా వాడు గుండు చేయించుకు వస్తే సిగ్గుతో బయటకు రాకపోతే తమ సామాన్లు దక్కుతాయని


మీ విలువైన పేనాలకు

శ్యామల ఫౌంటెన్ పెన్ సిరాలనేవాడండి




(SYAMALA INKS)

సాహసాత్ కలుపబడినది

సరదాగా వ్రాయుటకు

సర్వజనాదరణ పొందిన సిరాలు

గమనిక:

ప్రతి బుడ్డియందును ఒక అణా మొదలుకొని ఐదు రూపాయలు వరకు రొఖబహుమతులు గలవు

నీలును గమనించుము.

వివరములకు:

సరస్వతి ట్రేడింగు కంపెని,

ముంగమూరు. (నెల్లూరు జిల్లా)

ఆంధ్ర రాష్ట్ర ఏజంట్లు:
ది నెల్లూరు పేపరు మార్టు,
నెల్లూరు.

మద్రాసు సిటీ ఏజంట్లు:
శ్రీనివాస యేజన్సీసు,
త్యాగరాయనగరం,
మద్రాసు-17.





"Dara"

Fly Catching

Ribbons

తేనెటీగలు,

ఈగలు, దోమలు

ఇంకా ఇతర కీటకాలను

పట్టుకొనేందుకు

వలలు.

ఒకడజను వెల రు. 3/-

D. DARASHAW & Co,

24, Jambulwadi, Bombay-2.

# ★ తిరుపతి ప్రయాణం ★

చేశాకే గాని సాయంత్రానికల్లా యాభైనాలుగు చిల్లర తేలింది. ఆ నాలుగు రూపాయలు భజంత్రీల వాళ్లు తీసుకుపోయారు. మిగతా ధనం తాతయ్య భద్రంగా మూట కట్టాడు. తాతయ్య చూడకుండా వున్నప్పుడు జేబులో వేసుకొన్న బాపతు డబ్బులలో ఒక యూకలిప్టస్ ఆయిల్ బాటి లొకటి కొని వాళ్ళకు బాగా పట్టించాం మా బుజ్జిగాడూ, నేనూను. మిగతా రెండురోజులు మావూరి ప్రక్క పల్లెటూళ్ళకు పోయి దండగా అవో అరవై రూపాయలు తేలాయి. మా తాతయ్య ఇన్‌ఫ్లుయెన్సుమీద అరవై వచ్చాయనే చెప్పాలి. ఇంకేం మా నాన్నగారు మిగతాది పూర్తి చేశారు. పంతులుగారికి డబ్బు కిబ్బందిగా ఉందేమో మాకు త్వరలోనే ముహూర్తం పెట్టాడు.

ఇంతలో నారిజల్ట్సు వచ్చాయి. ఎంత వెదకినా నా నెంబరు కన్పించ లేదు. "వీడికి పొగరెక్కి చదవ లేదు. వీడికిగూడా గుండు చేయించండి" అజ్ఞాపించారు నాన్నగారు. నా ఉత్సాహం చచ్చిపోయింది.

ఎలా ఐతేనేం పదోతారీఖున సామానులన్నీ సర్దుకుని పెట్టెలతో బయల్దేరాం స్టాండుకి. "ముందర చిన్న తిరపతిపోయి తరవాత పెద్ద తిరుపతిపోదాము"ని తాత అన్నాడు. సర్లే అని వస్తున్న ఏలూరు బస్సు ఆపి అందరం ఎక్కాం. లగేజి అంతా పైన వేయించేశాను సక్రమంగా. మా తాతగారి కర్ర కొంతసేపటి తరువాత ప్రయాణీకులకు ఆటంకంగా ఉండడంవల్ల ఆయన కారు ఆగినచోట దిగి కర్రను టాప్ మీదికి విసిరాడు. మా స్కూల్ కెప్టెన్ స్పేర్‌తో విసిరినట్టుగా. అప్పుడే పైకెక్కి ఒక దబ్బనంవంటి ఆయుధంతో లగేజి తాలూకు బస్తా

దీపావళి పండుగకు
మా ఖాతాదారులందరకు
మా అభినందనములు
అర్పిస్తున్నాము

ప్రమాదరక్షణకు
ప్రశస్తమైనది
భీమా

ఎప్పుడే ప్రమాదం వస్తుందో, ఏ క్షణం ఎలా ఉంటుందో తెలియని ఈ దినాల్లో
* అగ్ని * మోటార్ కారు * కార్మిక నష్టపరిహారం
* నౌక * ఫిడిలిటీ గ్యారంటీ * మొదలైన భీమాలకు

—మాతో సంప్రదించండి:—

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్
జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,
"యునైటెడ్ ఇండియా బిల్డింగ్సు"
ఎస్ప్లనేడ్ - మద్రాసు.

Telephone: 4241. Telegrams: "UNIGEN"

బ్రాంచీలు:
బొంబాయి - కలకత్తా - కొలంబో - సింగపూరు - విజయవాడ -
ఢిల్లీ - పాట్నా - లక్నో - బెంగుళూరు - కోయంబత్తూరు.

సుగంధికా
సరస్వతీ తైలము



మెదడుకు, చల్లదనముకు, కన్ను, ముక్కు, చెవి, వ్యాధులకు, 32 సం॥ నుండి ప్రపంచమంతటావాడుచున్నారు ఒకసారివాడిన తెలియును మీ పెద్దడీలర్ల అందరి వద్ద దొరుకును.

ఈష్టన్ మెడికల్ వర్క్సు,
కాకినాడ.


డిస్ట్రిబ్యూటర్లు: సీతారామ్ జనరల్ స్టోర్సు
(ఏజెన్సీస్,) విజయవాడ -1.

లలో ఉన్న పలావ్ బిరియాన్నీని లాగుతున్న క్లీనరు శిరోపరిభాగాన ఒకా కర్ర తాకింది. వాడికి మూర్ఛ వచ్చినంత పని జరిగి పైనుంచి క్రిందికి దిగి నా తాతయ్యతో పోట్లాట సాగించాడు. కండక్టరు సలహా ప్రకారం తాతయ్య అరకప్పు కాఫీకి, మూడు చార్మినార్ సిగరెట్లకు వాడికి ఒకబేడ పారేశాడు. వెంటనే వాడు శాంతించాడు.

ఏలూరు చేరుతోందనగా వల్లూరు మలుపువద్దనుండి ఈదురు గాలి సాగించింది. ఇంతలో నా బుజ్జిగాడు తెలియక కారుబైటికి ఉమ్మేశాడు. అది వెనక సీటులో కూర్చున్న ఒక సూటువాలా ముఖానికి తుంపరలుగా తాకింది. వెంటనే ఆయన కారు ఆపించి దిగివచ్చి మావాడిని ఇంగ్లీషులో తిట్టడం సాగించాడు. మా వాడు "పాసరబుల్ సర్. ప్లీస్ ఎక్స్క్యూజ్ మీ" అన్నాడు. సరే ఆయన చల్లబడ్డాడు. ఈ వాతావరణంలో మునుగుతూండగానే ఏలూరు కానే వచ్చింది.

ఇక మేం చిన్నతిరుపతి బస్సు ఎక్కాలి. "ఇకనైనా దేవుడు మాకు మేలుచేయుగాక!" అనుకుంటూ నేనూ కారు దిగి సామానులు దింపించాను. ఒక బస్సుపై "తిరుమల-


మీరు బరువు తగ్గ గోరితే పస్తుండుట ఎందుకు? ప్రత్యేక పరిశోధకమైన మితాహారముతో ఆరోగ్యకర విధమున బరువును తగ్గించుకొనుడు:
ఉచిత కరపత్రము కొరకు.
ది డాల్టా అడ్వయిజరీ సర్వీస్ పోస్టుబాక్స్ 5363, బొంబాయి 1కి వ్రాయండి.
HVM. 257-722 TL

తికమక లతిప్పయ్య

కె. వల్లభరాజు (9 సం॥)-పెద్దాపురం

భీమడోలు" అని వ్రాసివుండడం చూచి వెంటనే దాన్లో లగేజి వేయించాను. మా వాడిని పోట టకు వెళదాంరమ్మన్నా. వాడు రానన్నాడు. నేను కాఫీ తాగి వచ్చేసరికల్లా మావాడు "సాగ్గైన ప్రాణ్ పోతే, నగ్ మెదడు చిన్నపోత్రి" అనే పోజులో వెంపు చేతుల్లో తలపెట్టుకుకూర్చున్నాడు. "నా గతికూడా అంతేకదా" అని తలచుకొనేసరికల్లా నాకు ఏడుపు వచ్చింది. సరే జరిగేదేదో జరుగక మానదను పెద్దల సూక్తి వున్నదేగాదుకదా అనుకొని నేనుకూడా ఫ్రంటుసీటులో కూలబడ్డాను.

★